

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 2 డిసెంబర్ 2025


## మా గ్రామానికి రోడ్డు మోక్షం ఎప్పుడో!

**పెనగలూరు, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం దిగువ సిద్ధవరం గ్రామానికి వెళ్లే మార్గం మరీ అధ్వానంగా మారింది అసలే మట్టి రోడ్డు ఇక వర్షం పడితే మొత్తం బురద మయంగా మారుతుంది ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నిత్యం పాఠశాలకు వెళ్లే విద్యార్థులు స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు ఇక అత్యవసర సమయంలో రోగులు గర్భిణీలు బాధలు వర్ణనాతీతం. ఈ సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన చర్యలు మాత్రం శూన్యం ప్రభుత్వాలు మారినా, పరిస్థితి మెరుగుపడటం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యలపై దృష్టి సారించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.గ్రామాలలో రోడ్లు గుంతలు పడి, ధ్వంసమై ఉన్నాయి. వానలు పడినప్పుడు ఈ రోడ్లు మరింత అధ్వానంగా మారి ఆ దారి వెంట వెళ్లాలంటే స్థానికులు హడలెత్తిపోతున్నారు. వాహనంతో వెళ్తే రోడ్డు దాటి బయటకు వస్తుందో? రాదో? చెప్పలేం. మరి కాలినడకన వెళ్దాం అంటే అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి. ఇలా నిత్యం విద్యార్థులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు దృష్టిలో ఉంచుకొని ఇకనైనా మాగ్రామానికి దారి వేయాల్సిందిగా గ్రామ వాసులు కోరుతున్నారు.



# రాజంపేటపై నిర్లక్ష్యమేలా




* అన్నీ ఉన్నా అలసత్వం ఎందుకు
* రాజంపేట ప్రాంత గొంతు కోసిన గత ప్రభుత్వం
* అదే తీరును అమలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం
* రాజంపేట విషయంలో మాట తప్పుతున్న ప్రభుత్వాలు
* ఇక్కడి ప్రజల మనోభావాలతో పనిలేదా

**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు జిల్లా కేంద్రానికి కావలసిన అన్ని వనరులు, వసతులు ఉన్నా పాలకులకు మాత్రం రాజంపేట ప్రాంతం అంటే చిన్నచూపే. ఎందుకంటే ప్రతి పార్లమెంటు కేంద్రాన్ని జిల్లా కేంద్రం చేస్తామని గత వైసిపి ప్రభుత్వం హంగామా చేసి ఆఖరికి జిల్లా కేంద్రాన్ని రాయచోటికి తరలించింది. ఆ సమయంలో కొంతమంది ఆందోళన చేసిన రాజంపేట ప్రజల మనోభావాలకు, అభిప్రాయాలకు ఏమాత్రం విలువ ఇవ్వకుండా ఇక్కడే ప్రభుత్వ కార్యాలయాలను కూడా రాజంపేటకు తరలించి వైసిపి ప్రభుత్వం తన అనుకుంది సాధించుకుంది. అయితే జిల్లా కేంద్రం కంటే ముందే రాజంపేటకు రావలసిన మెడికల్ కాలేజ్‌ను మదనపల్లికి తరలించినా ఎటువంటి వ్యతిరేకత లేకపోవడం, జిల్లా కేంద్రమైన వస్తుందని రాజంపేట ప్రజలు ఏ మరడంతో ఇదే అతనుగా రాజంపేట ప్రజల అలసత్వాన్ని ఆసరాగా తీసుకొని గత ప్రభుత్వం జిల్లా కేంద్రాన్ని కూడా మార్చేసింది. అయితే 2024 ఎన్నికల సమయంలో అనైతికంగా జిల్లా కేంద్రాన్ని మార్చారని ఎన్నికల ప్రచార సభలో కూటమి నాయకులైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కిరణ్ కుమార్ రెడ్డి ల సమక్షంలో రాజంపేట జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇవ్వడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అందరికీ రాజంపేట పై ఆశలు చిగురించాయి. అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్న సమయంలో జిల్లా కేంద్రాల మార్పు ఊపందుకోవడంతో అందరూ రాజంపేట జిల్లా కేంద్రం చేస్తారని ఎదురు చూడటం, ముఖ్యమంత్రి రాజంపేట పర్యటన సమయంలో ఏదైనా ప్రకటన చేస్తారని ఆశ పడడం చకచగా జరిగిపోయాయి. అయితే ప్రస్తుతం మదనపల్లి జిల్లా చేయడంతో ఇచ్చిన మాటను కుటుంబ ప్రభుత్వం నిలబెట్టుకుందని మదనపల్లి ప్రాంత ప్రజలు సంబరాలు చేసుకుంటే , రాజంపేట ప్రాంతానికి కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రస్తుతం జోరుగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. మదనపల్లి ని జిల్లా చేయడంలో మదనపల్లికి ఎంత అర్హత ఉందో అంతకు నాలుగింతలు జిల్లా కేంద్రం కావడానికి రాజంపేటకు కూడా అర్హత ఉందని ప్రస్తుతం రాజంపేట నుండి బలంగా డిమాండ్ లు వినిపిస్తున్నాయి. మరి గత ప్రభుత్వం చేసిన అన్యాయం ప్రస్తుత ప్రభుత్వం కూడా చేస్తుందో లేక ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరిస్తుందో వేచి చూడాలి.

### అన్ని అర్హతలు ఉన్న అలసత్వం ఎందుకు

పార్లమెంటు కేంద్రంతో పాటు అటు రైలు రవాణా, విమాన, రోడ్డు రవాణా తో పాటు నీటి వసతులు పుష్కలంగా ఉన్న రాజంపేట ప్రాంతానికి అన్ని అర్హతలు ఉన్న రాజకీయ స్వార్థంతో నాయకులు రాజంపేటకు అన్యాయం చేస్తున్నారని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తమకు మెడికల్ కాలేజీ లేకుండా, జిల్లా కేంద్రం లేకుండా, జిల్లా కార్యాలయాలు ఇక్కడ నుండి తరలించి, అన్నమయ్య డ్యామును అధోగతిపాలు చేసి,

మిగతా 2లో

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ పుట్టినరోజు వేడుకలు

- టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో సంబరాలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్డు పంపిణీ

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా కేక్ కోసి బాణసంచాలుకాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో







## సంక్షేమానికే పెద్ద పీట

* ప్రజా ఆమోదానికి ప్రాధాన్యత * సంక్షేమంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు,,
* గత ప్రభుత్వం చేసిన తప్పులకు రాజంపేట నష్టపోయింది
* జిల్లా కేంద్రం విషయంలో ఇక్కడి ప్రజాభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తాం
* రాజంపేట టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

సూర్య
www.suryaa.com



# క్రీడా మైదానం అభివృద్ధికి సహకరించండి

## -ఎంపీపీకి వినతి పత్రం ఇస్తున్న సొంరాజ్



**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలో గల క్రీడా మైదానం గత కొన్ని నెలలుగా పిచ్చి మొక్కలతో దర్శనం ఇస్తున్నాయి అని వారిని తొలగించే ప్రయత్నం చేయాలని స్వర్ణాంధ్ర మదర్ లాండ్ విక్టరీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వేప గుంట సొంరాజ్ సోమవారం మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయభాస్కర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొంరాజ్ మాట్లాడుతూ వర్షాలకు చెరువు నిండడం తో చుట్టూ ప్రక్కల జంతువులు మేత కోసం క్రీడా మైదానం లోని రావడం జరుగుతుందని, అని పెంట మైదానంలో విసర్జిస్తున్నాయి అని వారు వల్ల ఉదయం వాకింగ్ చేసేవారికి, ఆటలు ఆడే వారికి చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ప్రహరీ గోడ కొన్నిచోట్ల దారి ఉండడం తో జంతువులు లోపలికి వస్తున్నాయి అని అన్నారు. ఇదే విషయం ఎంపీపీ దృష్టికి తీసుకొని పోవడం జరిగింది అన్నారు. అందుకు ఆయన గోడల పూర్తిగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దానికి సంభందించిన అధికారుల మాట్లాడి శాశ్వత పరిష్కారం చేస్తామని హరి ఇచ్చారు అని తెలిపారు.

# అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్టు

## -"డిజిటల్ అరెస్ట్" పేరుతో 48 లక్షలు దోచుకున్న ముగ్గురు అరెస్ట్



**రాయచోటి,మేజర్ న్యూస్:** మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో భారీ మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠాను మదనపల్లి 1-టౌన్ పోలీసులు బట్టబయలు చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ ధీరజ్ సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. 75 ఏళ్ల రిటైర్డ్ నర్సు రేపురి బెంజిమెన్‌ను లక్ష్యంగా చేసుకున్న నిందితులు, సీబీఐ/ఈడీ అధికారులమంటూ బెదిరించి, "మీ మీద కేసు ఉంది" అంటూ భయపెట్టారు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో వీడియో కాల్‌లో ఉంచి, రూ.48 లక్షలు బదిలీ చేయించుకున్నారు. రాయచోటిలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులు పటాన్ ఇంథియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.32 లక్షల నగదు, 25 ఏటీఎం కార్డులు, మొబైళ్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకోగా, ఖాతాల్లో ఉన్న రూ.7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు. ఈ ముఠా కాంబోడియా కువైట్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ రఫీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

**ప్రజలకు ఎస్పీ హెచ్చరిక**

"డిజిటల్ అరెస్ట్ అంటూ చట్టంలో ఏం లేదు. ఎవరూ వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. ఏ దర్యాప్తు సంస్థా ఆన్‌లైన్‌లో డబ్బులు అడగదు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. అనుమానం వచ్చిన వెంటనే 1930 కు కాల్ చేయాలి" అని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన కోసం రూపొందించిన పోస్టర్లను కూడా ఎస్పీ ఆవిష్కరించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ పుట్టినరోజు వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)**జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ విశేషమైన కృషి చేశారన్నారు. 2014 నుండి ఎమ్మెల్యేగా తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశారని,ప్రతి మండలానికి మౌలిక సదుపాయాలని కల్పించారన్నారు. అంతేకాకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందువలన అండగా ఉంటూ మనసున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితమవుతున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్,పెద్దమండ్యం మండలం గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం,ఉపాధ్యక్షులు నారా శ్రీనివాసులు,శంకర్ యాదవ్ పీఏ నాగార్జున,యూనిట్ ఇన్చార్జిలు బిక్కా మధుకర్ యాదవ్,ప్రదీప్,రఘునాథ్ యాదవ్,నటరాజ్ నాయక్,ఎల్ఐసి శీనా మరియు రామానాయక్ తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయక్,పాపేపల్లి పెద్దన్న,ఇస్మాయిల్ (చింటూ) శివపురం బాబ్జాన్,మహేశ్వర్ రెడ్డి,రవి నాయక్,వీర ఓబులేసు,విశ్వనాథ్,బోడెం భాను యాదవ్,రఫీ,భరత్,రవీ నాయక్,మైసూర్ శ్రీనివాసులు,లైటింగ్ శ్రీనివాసులు,కలిచెర్ల అక్బర్,సైషావలి,మోహన్ నాయక్,తులసీధర్ నాయుడు,ఖాదర్,బూత్ ఇంచార్జి,గ్రామ అధ్యక్షులు,ఇతర అనుబంధ కమిటీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# సంక్షేమానికే పెద్ద పీట

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేసే ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చమర్తి మాట్లాడుతూ సంక్షేమం, వ్యవసాయం, పారిశ్రామిక రంగం అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 57 వేల కోట్లను ప్రజల సంక్షేమం కోసం పింఛన్ల రూపంలో ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అరకొరగా పెన్షన్స్ పంపిణీచేసి సరిపుచ్చుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కొక్కరికి 4000 ఆయా కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నారని ఆయన తెలిపారు. తల్లికీ వందనం లాంటి పథకాలను అమలు చేస్తూ అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో చదువుకున్న వారికీ ఉద్యోగాలు లేని పరిస్థితి నేడు గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని చమర్తి వివరించారు. గత ప్రభుత్వ హయాంలోనే జిల్లా కేంద్రం విషయంపై అనేక తప్పులు జరిగాయని,రాజంపేట ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించేలా ఇక్కడి ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పార్లమెంటు కేంద్రం జిల్లా కేంద్రంగా మారాలని విషయాన్ని మరచ గత ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వలన ప్రస్తుతం అనేక సమస్యలు వస్తున్నాయని, అయితే రాజంపేట ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇక్కడి ప్రజల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే బాధ్యత తమపై ఉందని కావున రాజంపేట ప్రాంతానికి కూడా న్యాయంజరిగేలా తాము సమస్యలను అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తామనితెలియజేశారు. ఏఎంసీ చైర్మన్ గన్నె సుబ్బనరసింనయుడు, రాజంపేట పట్టణ అధ్యక్షుడు డిఆర్ఎల్ మణి, రూరల్ అధ్యక్షుడు మేడికొండ రవి నాయుడు, లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్వారీ టిప్పర్లు,లారీల రాకపోకలతో దెబ్బతిన్న రోడ్డు



**- ద్విచక్ర వాహనాలు,ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది**

**- సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి సత్య,నారాయణస్వామి వినతి**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కోటవారిపల్లి పంచాయతీలో ఉన్నటువంటి క్వారీలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సత్య,నారాయణస్వామిలు సోమవారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం క్వారీ పనుల నిమిత్తం లారీలు,టిప్పర్లు రాకపోకలతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంద న్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు,ప్రజలు భయం గుప్పెట్లో పెట్టుకుని రోడ్డు గుండా ప్రయాణిస్తున్నారన్నారు. క్వారీ పనులు చేసే నిమిత్తం పెద్దపెద్ద రాళు పొలాల్లోకి వచ్చి పడుతున్నాయని,అదేవిధంగా గొర్రెలు,పశువులపై ఈ రాళ్లు పడడం ద్వారా గాయాల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేలుళ్లు జరిగే సమయంలో పెద్దఎత్తున శబ్దాలు వచ్చి ఇళ్లల్లో ఉండే పరిస్థితి లేకుండా పోతుం దన్నారు. మరి ముఖ్యంగా వర్షాకాలం వస్తే ఈ రోడ్డు కూడా వెళ్లాలంటే నరకం చూడాల్సి వస్తోందన్నారు. దీనిపైన పలుమార్లు అధికారులకు అర్జీలు సమర్పించిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ సమస్యపై స్పందించి క్వారీల నుండి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని,రోడ్డుకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలి

## -పంతగాని నరసింహ ప్రసాద్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో దిత్వా తుపాను ప్రభావం నేపథ్యంలో లోటట్టు ప్రాంత ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ సూచించారు. తుఫాను కొనసాగుతున్న రోజుల్లో ప్రమాదకర ప్రాంతాలు ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకూడదని వాటి దగ్గర జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. పిల్లలు, వృద్ధులను బయటకు అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుఫాను ఉధృతి తగ్గేంతవరకు అవసరం తప్ప ఇంటి బయటకు రాకపోవడం మంచిదని ఆయన తెలిపారు. తుపాను నేపథ్యంలో సోమవారం విద్యార్థులకు సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలను వర్షంలో తిరగనీయకుండా ప్రత్యేకంగా జాగ్రత్తలు అవసరమన్నారు. ఈ దిత్వా తుఫాను ప్రభావం వల్ల నియోజకవర్గ ప్రతి ఒక గ్రామంలోను ఎటువంటి సమస్యలు తలెత్తే కుండా సంబంధిత అధికారులు చొరవచూపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే రెవెన్యూ, పోలీసు లేదా సంబంధిత ప్రభుత్వ అధికారులకు తెలియజేయాలని పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు.

# రాజంపేటపై నిర్లక్ష్యమేలా

**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట ప్రాంతంలో వంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా, అన్ని విధాలుగా రాజంపేటను నిర్లక్ష్యం చేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అన్ని అర్హతలు ఉన్న రాజంపేటను జిల్లా కేంద్రం చేసి ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించాలని వారు తెలియజేశారు.

**పాస్‌పోర్ట్ పోయినవి**

**షేక్ బాబ్జి, తండ్రి సుబహాన్ షేక్, వయసు 37 సం", ముస్లిం, బేతల కాలనీ, రాయచోటి గ్రామం, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా అయిన నేను తెలియజేయడం ఏమనగా, 29.11.2025 తేదీన నేను బేతల కాలనీ నుండి రాయచోటి బస్టాండ్ దగ్గర ఉన్న ఎంఆర్ఓ ఆఫీస్‌కు ఆటోలో వెళుతుండగా నా పాస్ పోర్ట్ నెం. W 0283520 పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది ఫోన్ నెంబర్‌కు తెలియవలసిందిగా కోరుచున్నాను.**

**MOBile:** 9959635549

# ఇది మంచి ప్రభుత్వం
# పేదల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### -మట్లి సింగిల్ విండో అధ్యక్షులు అప్పలనేని నాగరాజ నాయుడు



**వీరబల్లి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం,తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు – నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సూచనల మేరకు మట్లి, ఓదివీడు, తాటిగుటపల్లి, నాయనివారిపల్లి, కావలి పల్లి గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ లు రాజ్జలక్ష్మి, భవ్య వెల్ఫేర్ అసిస్టెంట్ తులసి మరియు సొసైటీ మెంబెర్ ఆంజనేయులు మరియు మండల క్లస్టర్ ఇంచార్జి చలపతి లతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమం లో మరి కొంతమంది సచివాలయం సిబ్బంది మరియు ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వీరబల్లి మండలాన్ని రాయచోటి రెవెన్యూ డివిజన్ పరిధిలో కలపాలి



**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలాన్ని రాయచోటి రెవెన్యూ డివిజన్లో కలిపి సమన్యాయం చేయాలంటూ తహసీల్దార్ కాజాభికి విఆర్డీఎస్ సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి, పెద్దివీడు సర్పంచ్ తాటిగుట్ల నాగిరెడ్డి, తాటిగుంటపల్లి సర్పంచ్ గోపినాథ్ రెడ్డి కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా సరిహద్దుల్లో వున్న వీరబల్లి మండలం ఇరవై కిలోమీటర్ల లోపే ఉందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మాకు రాయచోటి డివిజన్ లో కలిపితే వీరబల్లి మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మేము రాజంపేట వెళ్లాలన్న కనీసం బస్సు సౌకర్యం కూడా లేదన్నారు సుమారు అరవై కిలోమీటర్ల దూరంతో పాటు రెండు ఘాట్ సెక్షన్లు దాటుకొని రాజంపేట చేరుకోవాలని తెలిపారు. జిల్లాల పునర్వ విభజన కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా నుండి మదనపల్లి విడిపోయి జిల్లా అవుతోంది కాబట్టి రాజంపేట నియోజకవర్గ%శీ%లోని వీరబల్లి, సుండుపల్లి మండలాలను రాయచోటి రెవిన్యూ డివిజన్లో కలిపితే అన్ని విధాలుగా రెవిన్యూ ఉద్యోగులకు, మండల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం



**వీరబల్లి, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కల్గి ఉండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రఘురామయ్య, భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ ప్లకార్డులు చేత పట్టుకొని ర్యాలీగా బయలుదేరి వీరబల్లి బస్టాండ్ వరకు చేరుకొని మానవహారంగా ఏర్పడి అన్ని వ్యాధుల్లో కల్లా ప్రాణాంతకమైన వ్యాధి ఎయిడ్స్ వ్యాధి అని దీనికి నివారణ ఒక్కటే మార్గమని ఇది అంటూ వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని ముందస్తుగా నివారణ చర్యలు తీసుకుంటే దీని బారిన పడేటటువంటి వ్యక్తులు ఎక్కువగా సంభోగం వల్ల అవగాహన లేకపోవడం వల్ల దీని బారిన పడుతుంటారని కాబట్టి విద్యార్థులందరూ అవగాహన కలిగి మీ చుట్టూ ఉండే వారికి సమాజంలో ఉండే ప్రజలకు దీని యొక్క ఆవశ్యకతను గురించి తెలియజేసి ప్రజలను దాని భారీ నుంచి కాపాడాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రఘురామయ్య,భాస్కర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.




# దుర్వాసనతో బండమీద హరిజనవాడ



**పీలేరు, మేజర్‌న్యూస్:** పీలేరు మండలం దొడ్డి పల్లి గ్రామంలోని బండమీద హరిజనవాడ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన డ్రైనేజ్ సమస్యపై ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి ఆధ్వర్యంలో పీలేరు మండల అధ్యక్షులు వై. వెంకటరమణ గారి నాయకత్వంలో ఈ రోజు పీలేరు మండల ఎంపీడీవోకు అర్జీ అందజేశారు. గ్రామస్తులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాని పరిస్థితి కొనసాగుతూనే ఉంది. ప్రత్యేకంగా ఇటీవలి వర్షాల కారణంగా డ్రైనేజ్‌లో నిల్వ నీరు నిలిచిపోయి, ప్రాంతం మొత్తం తీవ్రమైన దుర్వాసన వ్యాపించింది. దోమల పెరుగుదలతో చిన్నపిల్లలు, పెద్దలు విషజ్వరాలు మరియు ఇతర రోగాలకు గురవుతున్న ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఈ విషమ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హరిజనవాడలో డ్రైనేజ్ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి రాయలసీమ కన్వీనర్ గుర్రం నారాయణ, జిల్లా అధ్యక్షులు నక్క వెంకటరమణ, ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి జిల్లా కార్యదర్శి మద్దెల రమేష్, నాయకులు గుర్రం లోకనాథం, గుర్రం సురేంద్ర, గుర్రం శివ, గుర్రం నాగేంద్ర, డి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం డిగ్రీ కళాశాలలో 'కౌటిల్య'చే ఇండక్షన్ కార్యక్రమానికి శిక్షణ



**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు పంచాయతీలోని విశ్వం డిగ్రీ విద్యార్థులకు ఓరియెంటేషన్ మరియు ఇండక్షన్ కార్యక్రమం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రఘునాథరెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా కౌటిల్య ఇనిస్టిట్యూషన్ కంపెనీ చే ఎంప్లోయబిలిటీ (ఉద్యోగ సామ్యార్థ నైపుణ్యాలు) మరియు లైఫ్ స్కిల్స్ పై ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు.దీనిలో కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్ మరియు సీనియర్ మేనేజర్ ఎన్.ఎస్.రెడ్డి,మోటివేషనల్ స్పీకర్ రామ్మూర్తి శిక్షకులగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఐక్యూఏసి కో–ఆర్డినేటర్ శివ ప్రసాద్,విభాగ అధిపతులు లక్ష్మీ నారాయణ,అనురాధ,రాజగోపాల్,బావజాన్,అరుణాదేవి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌటిల్య కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు ఈ మూడు సంవత్సరాల అకడమిక్ విద్య మీ కెరీర్లో చాలా విలువైంది.మీరు ఈ చదువుతో పాటు,పరిశ్రమ నైపుణ్యాలు అలవర్చుకోవాలి.నేడు కృత్రిమ మేధ,చాట్ జి.పి.టి,డేటా సైన్స్ యుగం నడుస్తోంది.ఇలాంటి తరుణంలో మీరు దృష్టి పెట్టాల్సిన నైపుణ్యాలు – తార్కిక ఆలోచన (లాజిక్)తో కూడిన పరిజ్ఞానం.అంటే ప్రోగ్రామింగ్,కోడింగ్ లాంటి సాంకేతిక విజ్ఞానంతోపాటు, లైఫ్ స్కిల్స్ (జీవిత నైపుణ్యాలు) కూడా అవసరం.విద్యార్థులు 'సమస్య పరిష్కారం,బృంద నైపుణ్యాలు, నాయకత్వం, నైతిక విలువలు,భావవ్యక్తీకరణ'పై పట్టు బిగించాలి.ఈ సమయంలో మీరు మీ వ్యక్తిత్వాన్ని మెరుగు పరుచుకోవడానికి ప్రముఖ రచయిత పుస్తకాలూ చదవాలన్నారు.సీనియర్ ఎన్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ఇండియాలో దాదాపుగా 30 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు అరథమెటిక్,రీజనింగ్,ఇంగ్లీష్ మరియు జనరల్ నాలెడ్జి అనే 4 సబ్జక్ట్స్ తో ఒకటే కామన్ సిలబస్ వుంది.కాబట్టి,మీ ఖాళీ సమయంలో మీ అకడమిక్ చదువుతో పాటు,ప్రభుత్వ పోటీ పరీక్షలకు కూడా లక్ష్యం పెట్టొకోవచ్చునన్నారు.దీనిలో ప్రభుత్వ బ్యాంకు పరీక్షలు,స్టాఫ్ సెలక్షన్ కమిషన్,రైల్వే బోర్డు తదితర రిక్రూట్మెంట్స్ భాగంగా వున్నాయి.మొటివేషల్ స్పీకర్ రామ్మూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు,గురువు గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మరియు సెల్యూట్ కొట్టే స్టేజి నుంచి సెల్యూట్ కొట్టించుకునే స్టేజీకి వరకు విద్యార్థులు చేరాలని,తినడానికి తిండి లేని స్థాయి నుండి తినడానికి సమయం లేని స్థాయికి విద్యార్థులు ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రఘునాథరెడ్డి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంట



### -చేతికి వచ్చిన పంట నీట ముగింది.
### -మాకు న్యాయం చేయాలన్న రైతులు
### -అధికారులు పరిశీలించి నష్టం అంచనా వేయాలి

**నందలూరు మేజర్ న్యూస్:** అకాల వర్షాలకు చాలా వరకు వరి పంట నష్టం వాటిల్లింది అని మనాదాలమ్ లోని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. చేతికి అంది వచ్చిన పంట నీటి పాలు అయిందని అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న డిత్వా కారణం గా తమ పంట మునిగి పోయింది అని అన్నారు. మండలం లోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లో గల గొల్లపల్లి, ఇసుకపల్లి , నందలూరు గ్రామ లలో పంట నష్టం వాటిల్లింది. దీనిని సంభందించిన అధికారులు పర్యటించి తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తమకు సాయం చేయకపోతే అప్పులతో మా పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.



# ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి




- మిట్స్ యూనివర్శిటీలో డేవ్ఒప్స్ అంశంపై వర్కుషాప్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు (డేవ్ఒప్స్ జర్నీ ఆన్ క్లౌడ్ ఏ.డబ్ల్యూ.ఎస్) అనే అంశంపై వర్కుషాపును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైలోని వింగ్స్ టెక్నాలజీస్,కార్పొరేట్ ఐ.టి ట్రైనర్ స్లీటోన్ జార్జ్ పాల్.ఏ పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న క్లౌడ్ టెక్నాలజీలను అర్థం చేసుకొని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడం చాలా ముఖ్యమన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ సామర్థ్యంగల టూల్స్ వినియోగం,డేటా సెక్యూరిటీ బ్యాకప్ సదుపాయాలు ,పరిశోధన మరియు కొత్త ఆవిష్కరణలకు మద్దతు వంటి ప్రయోజనాలు క్లౌడ్ టెక్నాలజీ అందిస్తు న్నాయన్నారు.ఈ శిక్షణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) క్లౌడ్ సర్వీ సులు,డేవ్ఒప్స్ టూల్స్,ఆటోమేషన్ ప్రాసెస్ ,సెక్యూరిటీ ఇంటిగ్రేషన్ వంటి ముఖ్య అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు.క్లౌడ్ ఆధారిత అప్లికేషన్ల అభివృద్ధి, డిప్లాయ్‌మెం ట్, మానిటరింగ్ పద్ధతులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు.విద్యార్థులు ఆధునిక ఐటీ పరిశ్రమలో అత్యంత అవసరమైన డేవ్ఒప్స్, ఏ.డబ్ల్యూ.ఎస్,అజురే,గూగుల్ క్లౌడ్ వంటి ప్లాట్‌ఫార్మ్‌లపైనైపుణ్యాలనుపెంపొందిం చుకోవడం ద్వారా భవిష్యత్ ఉద్యోగావకాశాలకు మరింత సిద్ధమవ్వాలన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్,కో-ఆర్డినేటర్ ఎన్.నిర్మలా దేవి,డాక్టర్ శివరాజ్.సి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వితంతు పింఛనుకు నోచుకోని గిరిజనులకు బత్యాల భరోసా 1000 పింఛన్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం పలు మండలాల్లో ఉన్న గిరిజన కాలనీలో నివసిస్తూ భర్తను కోల్పోయి ప్రభుత్వం నుంచి పింఛను మంజూరు కానీ 217 మంది గిరిజన వితంతువులకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తన సొంత నిధులతో ప్రతినెల ఒక్కొక్క ఎస్టి వితంతు మహిళకు 1000 రూపాయల చొప్పున బత్యాల భరోసా పింఛన్లను అందజేస్తూ వారిని ఆదుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి పింఛన్లు మంజూరు అయ్యేంతవరకు సొంత నిధులతో పింఛన్లను అందజేస్తానని వారికి గట్టి భరోసా ఇచ్చారు. గిరిజన కాలనీలలో పర్యటించే సమయంలో ఆ కాలనీలకు సంబం ధించిన కొందరు వితంతు మహిళలు బత్యాల వద్దకు వచ్చి భర్తను కోల్పోయి ప్రభుత్వం అందించే వితంతువు పింఛన్లకు తాము అర్హులమైనా గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్లు ఇవ్వడం లేదని, ఎంతోమంది నాయకులు, అధికారుల వద్దకు వెళ్లి మాకు పింఛన్లను మంజూరు చేయించాలని కాళ్ళ వేళ్ళపడివేడుకున్నాఎవరుకనికరించలేదని మొ రపెట్టుకొని ఆవేదన వ్యక్తం చేయడంతో ఆయన దానికి స్పందించి,వెంటనే రైల్వేకోడూరు నియోజక వర్గంలోనిఅన్నిమండలాల్లోగిరిజన కాలనీలో నివసి స్తూ పింఛనుకు నోచుకోని వితంతువులు ఎంత మంది ఉన్నారో సర్వే చేయించి వారికి ప్రతి నెల ఒకటో తేదీ కంటే ముందుగానే పెన్షన్ పంపిణీ చేసేవారిని కానీ నిన్న అధిక వర్షాల కారణంగా సోమవారంఅర్హులైనఒక్కొక్కరికి 1000 ల చొప్పున సొంత నిధులతో బత్యాల భరోసా పింఛన్లను వారి వర్గీయులు ద్వారావారిఇంటివద్దకే వెళ్లి అందజేస్తూ వారిని ఆదుకుంటున్నారు. 2024 ఏప్రిల్ నెల నుంచిఇప్పటివరకు పింఛన్లు కు నోచుకోని గిరిజన వితంతువులకు బత్యాల తన సొంత నిధులతో పింఛన్లను పంపిణీ చేస్తుం డడంతో గిరిజన కాలనీలో నివసిస్తున్న ప్రజలు, బత్యాల వర్గీయులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బత్యాల భరోసా పింఛన్లు అందుకుం టున్న వితంతు మహిళల వదనాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో బత్యాల వర్గీయులు శ్రీకారం శివయ్య, వీరిశెట్టి ఈశ్వరయ్య, మనోహర్,చిన్నయ్య,నరసింహులు,పగడాల మణి ప్రసాద్, శ్రీనివాస రాజు, క్రిష్ణయ్య, మాజీ సర్పంచ్ తోట పిచ్చయ్య, పెనగలూరు మురళీ, అమీరుల్లా, బాలాజీ, చిన్నా ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# ఎండైనా, వానైనా, తుఫాన్ అయినా సంక్షేమంలో తగ్గేదేలే

టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ఎండైనా, వానైనా ,వరదైనా, దిత్వ తుఫాన్ అయినా తగ్గేదే లేదని, ప్రతినెలా మొదటి రోజే ఇంటి వద్దకు పెన్షన్ అం దించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కమిట్మెంట్ ను ప్రతి టిడిపి నాయకుడు,కార్యకర్త నిరూపించారని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులుపంతగానినరసింహ ప్రసాద్ తెలియ జేశారు.సోమవారం పంతగాని సొంత పంచాయతీ నాగవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకం విషయంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా తగ్గేదే లేదని, చంద్రబాబు ఆదేశాలను పాటిం చడమే తమ ప్రధమ కర్తవ్యం అని, ఒకటవ తేదీ తెల్లవారుజామునపింఛన్దారులకుపింఛన్ అందించి వారి ముఖంలో చిరునవ్వు చూసి ప్రతి కార్యకర్త తాము చేస్తున్న పనిని సగవురవంగా భావించాలని తెలియజేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా సమపాలల్లో చూసినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అలాంటి నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టమని ఆయన తెలియజేశారు.



# పింఛన్ పథకం కాదు భరోసా

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** పింఛన్ అనేది పథకం కాదని భరోసా అని,పేదల ముఖంలో చిరునవ్వులు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులను గట్టెక్కించాలనే, ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకా లను అమలు చేస్తున్నట్లు తెదేపా పార్లమెంట్ అధ్య క్షులునియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సోమవారం రాజంపేట మండలం మందరం గ్రామపంచా యతీ, రాచపల్లె నందు పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీకార్యక్రమానికినిర్వహించారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నా మని తెలియజేస్తూ, వితంతు,వృద్ధాప్యం, వికలాం గులకు,ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లు పెంచి నట్టు ఆ మొత్తాన్ని వారికి సకాలంలో అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు తన మాట నిలబెట్టుకు న్నారు చమర్తి పేర్కొన్నారు.అనంతరం పార్టీ ముఖ్య నాయకులు సమావేశమయ్యి పార్టీస్థితిగతులపై చర్చించి పలు సలహాలు సూచనలు ఆయన చేసారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నె సుబ్బనరసయ్యానాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, హత్యరాల ఆలయచైర్మన్ పూల నరసింహులు,సొసైటీ చైర్మన్ ముళ్ళగూరిసుబ్రహ్మణ్యంనాయుడు,గ్రామ అధ్య క్షులుశంకర్రాజు,దగ్గుబాటి వెంకటేశ్వర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున నాయుడు,రాంప్రసాద్ ముదిరాజ్, దాసరి కళాధర్,పరశురాం నాయుడు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# శ్రీశైల మల్లన్న ను దర్శించుకున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్ :** సోమవారం వేకువ జామున శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబ స్వామి వారిని డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జుని దర్శనం ఎంతో ఆనందదాయకమని,ప్రతి ఒక్కరి పై ఆయన ఆశీస్సులు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిప్పన నాగభూషణం, నవీన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి , శివకుమార్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిడిపి నేతలు

**సిద్ధవటం ,మేజర్‌న్యూస్ :** సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం గెజిట్ నోటిఫికేషన్ పై టిడిపి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఒంటిమిట్ట , సిద్ధవటం మండలాల టిడిపి నేతలు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు కడపకు అతి తక్కువ కిలోమీటర్ల వ్యవధిలో ఉన్నాయని అధికారుల పొరపాటు వల్ల తప్పిదం జరిగిందని సిద్ధవటం మండలం దాదాపు కడప కార్పొరేషన్ పరిధిలోకి వస్తుందని జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రజల అభ్యంతరాలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు గతంలో సిద్ధవటం మండలం కడప నియోజకవర్గ పరిధిలో ఉండిందని కడప జిల్లా ప్రజలకు సిద్ధవటం పెన్నా నది నుండి త్రాగునీరు వస్తున్నాయని ఒంటి మిట్ట ఆలయం రెండవ భద్రాద్రిగా కడప జిల్లాలో కొనసాగుతూ ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఒంటిమిట్ట సిద్ధవరం మండలాలు కడప జిల్లా పరిధిలో ఉండేటట్లు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ప్రజా ప్రతినిధులు ఎవరు శాశ్వతం కాదని ప్రజలే చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రజల అభ్యంతరాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మాట్లాడుతూ సిద్ధవటం మండలం కడప పట్టణానికి విడదీయరాని బంధం ఉందని పేద బలహీన వర్గాల కుటుంబీకులు చేనేత కార్మికులు పలు సమస్యలపై జిల్లా కేంద్రమైన కడప కు వెళ్తూ ఉంటారని అన్నమయ్య జిల్లా రాయచోటి దాదాపు 80,కిలోమీ, ఉంటుందని ఏదైనా సమస్య వచ్చినప్పుడు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే పేద ప్రజలు ఇబ్బంది పడతారని అధికారులు పరిశీలించి సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలో విలీనం చేయాలని అన్నారు సింగల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు మాట్లాడుతూ సిద్ద వటం మండలం తిరిగి కడప జిల్లాలో విలీనం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించి న్యాయం చేయాలని విద్యార్థులు ఉద్యోగస్తులు ఎంతోమంది ఇబ్బంది పడతారని ప్రజల అభ్యంతరాలను పరిశీలించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సిద్ధవటం మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.



# బాలికల జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ డే

– హాజరైన ఇంచార్జి ప్రిన్సిపాల్ శివపార్వతి దేవి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని సోమవారం జరుపుకున్నారు.ఇందులో భాగంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శివ పార్వతి దేవి అధ్యక్షతన కళాశాలలో ఎయిడ్స్ నివారణ గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి అంటే ఇది ఒక వైరస్,ఇది శారీరక సంపర్కం ద్వారా మాత్రమే ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని,దీనికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి ప్రసంగిస్తూ ఈ హెచ్ఐవి వైరస్ మొట్టమొదట దక్షిణాఫ్రికా దేశం నుండి కోతులు ద్వారా వ్యాపించి ప్రపంచాన్నే నేడు వణికిస్తున్నటువంటి ఒక వ్యాధి అన్నారు.దీనికి నివారణ ఒక్కటే మార్గం మందులు ఏమీ లేవని,నేటి బాలబాలికలే రేపటి దేశ పౌరులు కావున విద్యార్థులు హెచ్ఐవిపైన అవగాహన పెంచుకొని మీరు మీ తల్లిదండ్రులు,మీ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికి ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలని ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతిఒక్కవిద్యార్థి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. తరువాత కళాశాలలోని నర్సింగ్ అధ్యాపకురాలు చంద్రకళ ప్రసంగిస్తూ ఇది అనేక విధాలుగా ఒకరి నుండిమరొకరికివ్యాపిస్తుందని,అందులో ముఖ్యంగా సెక్స్ ద్వారా సంక్రమిస్తుందని ఒకవేళ సంక్రమించిన మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన కొంత జీవిత కాలాన్ని పొడిగించవచ్చని ఎయిడ్స్‌రోగులపట్లవివక్షత చూపకూడదని తెలియజేశారు,అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ప్లేకార్డ్స్ పట్టుకుని టౌనులో ప్రదర్శన చేస్తూ ఎయిడ్స్ పైన స్లోగన్స్ ఇస్తూ,సంత గేట్ బెంగళూరు బస్టాండ్,మల్లికార్జున సర్కిల్ ద్వారా కళాశాలకు ర్యాలీగా వచ్చి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలలోని అధ్యాపకులు శ్రీదేవి,మాలతితో పాటు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# 6న ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాలు

దివ్యాంగుల సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షులు వంగిమల రంగారెడ్డి



**రామాపురం, మేజర్ న్యూస్** : డిసెంబర్ 06వ తేదీ శనివారం రాయచోటి పట్టణం మాసాపేటలోని మార్కెట్ యార్డు నందు ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులసంక్షేమ సంఘం (ఏపిడిఎస్ఎస్) ఆధ్వర్యంలో 66వ ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని దివ్యాంగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా యువజన క్రీడల మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విశిష్ట అతిథులుగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ , జిల్లా ఎస్ పి ధీరజ్ కుసుగుని , తహసిల్దార్ రాయచోటి, ఎంపిడిఓ రాయచోటి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి లు హాజరవుతారని తెలిపారు. వంగిమల్ల రంగారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు సంబంధించిన విషయాలపైచర్చించడంజరుగుతుందని, మంత్రి అధికారుల నుండి దివ్యాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలు పొందడం జరుగుతుందని రంగారెడ్డి తెలిపారు.కావున జిల్లాలోని దివ్యాంగులు విరివిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రంగారెడ్డి కోరారు. కార్యక్రమ అనంతరం దివ్యాంగులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డిచే దుస్తుల పంపిణీ, అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఇది ఒక చక్కటి వేదిక అని దివ్యాంగులందరూ సమావేశానికి హాజరై తమ సమస్యలు పరిష్కరింప చేసుకోవాలని రంగారెడ్డితమసోదర దివ్యాంగులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో వంగిమల్ల రంగారెడ్డితోపాటు పి ఆంజనేయులు హాజరు కావడం జరిగింది.

# జిల్లా సాధన కొరకు కదం తొక్కుతాం

ఉద్యోగ సంఘాలు పార్టీ నాయకులు, ప్రజలు స్వతంత్రంగాముందుకురావాలి – పిలుపునిచ్చిన జేఏసీ నాయకులు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా సాధన కోసం సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో రాజంపేట రోడ్లు భవనాల అతిథి గృహంలో ఉద్యోగ సంఘాలు ప్రతినిధులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట కేంద్రంగా సాధించేందుకు అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు ఉద్యోగస్తులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆర్థికంగాను అన్నివేళల జిల్లా కేంద్ర సాధన కోసం మేము కృషి చేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల నాయకులు హాజరయ్యారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలి మధ్యలో ఉన్నటువంటి రాజంపేట ను కాకుండా వేరే అవకాశమే లేనటువంటి రాయచోటి నీ కేంద్రంగా ఉంచుతే మేము ఉద్యమించడానికి సంసిద్ధమని అక్కడికి వచ్చినటువంటి వ్యక్తులు తెలిపారు. అలాగే అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక ఇక్కడే ఉండగా, మరియు అవ్వ గారి ఊరైన ఊటుకూరు గ్రామం అయినప్పటికీ ఇటువంటి మహానీవుడి పేరును రాయచోటి జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టడం చాలా దారుణం అని అన్నారు. కార్యాచరణ ప్రకటించుకుని ముస్లిం మైనార్టీ నాయకులు గల కార్యాచరణ అమలు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ,అప్లికేషన్స్ అంశంపై వర్క్ షాప్



**రామాపురం, మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు "సైబర్ సెక్యూరిటీ మరియు అప్లికేషన్స్" అనే అంశంపై ఆరు రోజుల వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా అమిత్ కుమార్, సీఈవో, సావరి మైండ్స్, న్యూఢిల్లీ హాజరై విద్యార్థులకు విలువైన విషయాలను వివరించారు.సదస్సులో మాట్లాడిన అమిత్ కుమార్ నేటి డిజిటల్ ప్రపంచంలో బ్యాంకింగ్, ఈ-కామర్స్, డేటాబేస్ సంస్థలు తరచుగా హ్యాకింగ్ దాడులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ దాడుల కారణంగా విలువైన డేటా, ఆర్థిక నష్టం చోటుచేసుకుంటుందని తెలిపారు. నెట్వర్క్ హ్యాకింగ్, అప్లికేషన్ హ్యాకింగ్, ఇంజనీరింగ్ హ్యాకింగ్ వంటి దాడులను ఎదుర్కోవడానికి సైబర్ సెక్యూరిటీ ఒక శక్తివంతమైన రక్షణ కవచమని ఆయన విశదీకరించారు.అలాగే ప్రతి డిజిటల్ సంస్థలో అడ్మినిస్ట్రేటివ్ విభాగం హ్యాకింగ్‌కు గురికాకుండా ఉండేందుకు సైబర్ సెక్యూరిటీ తప్పనిసరి అవుతుందని, ఈ రంగంలో దేశవ్యాప్తంగా 50 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను అభ్యసించాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూప్రస్తుతం యూనివర్సిటీలు అప్లికేషన్ ఆధారిత ప్రయోగ పాఠాలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు కళాశాలలోనే టెక్నికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయని చెప్పారు. మార్కులు మాత్రమే ప్రామాణికం కాదని, కమ్యూనికేషన్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్‌లో దృఢతసాధించాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైబర్ సెక్యూరిటీపై వివిధ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట రమణ, విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రపంచానికి ఆహారాన్ని అందించే రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సోమవారం రాజంపేట మండలం,మందరం గ్రామపంచాయతీ నందు నిర్వహించిన "రైతన్న... మీకోసం" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయం,మెలుకువలు నేర్చుకోవాలని,వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలని,ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ప్రత్యేకంగా పాల్గొన్నారు.

# ఉత్తమ వాకర్ రాజుకి సన్మానం

– వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు



**రాజంపేట మేజర్‌న్యూస్:** సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు రాజంపేట వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యుడు కొండూరు శరత్ కుమార్ రాజును ఘనంగా సత్కరించారు. భీమవరంలో ఆదివారం జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ప్రభావతి, భీమవరం వాకర్స్ జిల్లా గవర్నర్ రామరాజు మాజీ అధ్యక్షులు సీతారామయ్య, ఆసంఘనాయకులుసుబ్బారెడ్డి,మురళీమోహన్‌తదితరులు ఘనంగా సత్కరించి ప్రశంసించారు. కొండూరు శరత్ కుమార్ రాజు వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులుగా పదేళ్లుగా కొనసాగుతూ నడక గొప్పతనంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.

# హత్యరాల పునరావాస కేంద్రం పరిశీలించిన చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న వారికి త్రాగునీరు,ఆహారం,విద్యుత్,వైద్య సదుపాయాలు,పారిశుధ్య పరిస్థితులను తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పరిశీలించారు.సోమవారం నాడు రాజంపేట మండలం,అప్పారాజుపేటగ్రామ పంచాయతీ, హత్యరాల పునరావాస కేంద్రాన్ని చమర్తిపరిశీలించారు.ఈసందర్భంగాచమర్తిమాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.అనంతరం పునరావాస కేంద్రంలో బాధితులను పరామర్శించి, సదుపాయాలపై చమర్తి జగన్ మోహన్ రాజు ఆరా తీశారు.ఈకార్యక్రమంలో రెవిన్యూ,పంచాయతీరాజ్,హౌసింగ్‌శాఖపార్టీ ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.



# రెడ్డివారిపల్లె తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయిన వైనం

అధికారులారా మార్గం చూపి గ్రామ వాసులను రక్షించండి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారిపల్లికి వెళ్లే మార్గంలో నడిచి వెళ్ళే దారిలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో వేసిన తాత్కాలిక రోడ్డు వర్షానికి కొట్టుకుపోయింది. తాత్కాలికరోడ్డుకొన్నినెలలుగడవకముందేరోడ్డుకొట్టుకుపోవడంతో గ్రామస్తులు పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేసి ఉంటే ఆ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి సంబంధిత అధికారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పుడు ఏది చేయాలని ఉన్నా ఏరు ఉధృతం తగ్గేంత వరకు ఆగాల్సిందే నని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీని వల్ల గ్రామ వాసులకు రాకపోకలు స్తంభించి పోయాయి. ఈ పరిస్థితులదృష్ట్యారాజకీయనాయకులుసర్పంచ్‌లు సంబంధించిన అధికారులు చొరవచూపి చర్యలు తీసుకోవాలని రెడ్డివారిపల్లి వాసులు కోరుతున్నారు.

## రాఘవరాజుపురంలో రోడ్డు ప్రమాదం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురం పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బాలిరెడ్డిపల్లికి చెందిన గంగమ్మ తిరుపతి నుంచి కారులో వచ్చి దిగిన అనంతరం రోడ్డు దాటుతుండగా మరో కారు ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావంతో ఆమె గాల్లోకి ఎగిరిపడింది. తీవ్రంగా గాయపడిన గంగమ్మను తిరుపతిలోని ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ముమ్మరంగా పెన్షన్‌ల పంపిణీ



**రామాపురం, మేజర్‌న్యూస్ :** మండలం లోని13గ్రామ పంచాయతీల పరిదిలో పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. అన్నీ గ్రామ సచివాలయంల పరిధిలోని సచివాలయంల సిబ్బంది టీడీపీ నాయకులు ఆద్వర్యంలో ఇంటి ఇంటికి తిరిగి పంపిణి చేశారు.

## అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌తోనే భద్రత.. కిషోర్ నాయుడు

**పీలేరు మేజర్‌న్యూస్ :** అర్హులైన పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంతో ఆదుకోవడం జరుగుతుందని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు తెలిపారు. ఆయన దొడ్డిపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది వినోద్ కుమార్ తో పాటు పలుచోట్ల పెన్షన్ పథకంలో పాల్గొని అర్హులైన వారందరికీ పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతినెలా ఒకటో తేదీన ఉదయం 6 నుండి కూటమి నాయకుల తోపాటు సచివాలయ సిబ్బంది పెన్షన్ పథకం అందజేస్తూ 99 శాతం పూర్తి చేస్తున్నామని, ఆయన తెలిపారు.



# చారిత్రాత్మకమైన మదనపల్లె జిల్లా ఏర్పాటు హర్షణీయం

– మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణ దేవరాయలు పేరు పెట్టాలి – రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఆద్వర్యంలో సబ్ కలెక్టరుకు వినతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లెను జిల్లాగా ప్రభుత్వం ఆమోదించడం పట్ల రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రాయల్ పీపుల్స్ ఫ్రంట్,బలిజ,కాపు నాయకులు సమావేశమయ్యారు. నూతన మదనపల్లె జిల్లాకు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు పేరు పెట్టాలని సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. మదనపల్లె జిల్లాకు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు పేరు పెట్టడానికి సముచితమని వివరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం వెలుపల మీడియాతో శెట్టి సీతారాం బాబు మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య వీరుడు దేశభాషలందు తెలుగు భాష లెస్స అని ప్రపంచానికి చాటి చెప్పిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల వారి పేరును ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. దక్షిణ భారతదేశంలో బహుమనీలను తరిమికొట్టిన మహా వీరుడని వివరించారు. తిరుపతి తిరుమల దేవస్థానం,శ్రీకాళహస్తి, హంపి,కాణిపాకం, శ్రీశైలం లాంటి దేవాలయాలు నిర్మించిన గొప్ప చక్రవర్తి అని వివరించారు. సాహిత్య,కళలకు ఎనలేని సేవ చేశాడనివివరించారు. చెరువులు, పంట కాలువలు త్రవ్వించిరైతులపక్షపాతిగానిలచాడని కొనియాడారు. మదనపల్లె ప్రాంతానికి శ్రీకృష్ణ దేవరాయలకు విడదీయరాని బంధం వుందని,నూతనంగా ఏర్పడే మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణ దేవరాయలు పేరు పెట్టాలనికోరారు. ఈకార్యక్రమంలో వెంకటరమణ, రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నాయకురాలు శ్యామల, రామచంద్ర,స్వరూప,పూలవిద్యాసాగర్ ,విశ్వనాథ్, అరుణ,గల్లా అంజి తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా జరిగిన గీతా జయంతి వేడుకలు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** గీతా జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవస్థానము నందు ఆదివారం నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ భగవాన్ గీతా సేవా సత్సంగం వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. ముందుగా వేద పండితులు యతిరాజం హరినాథ శర్మచే శ్రీకృష్ణ పరమాత్మునికి పూజలు నిర్వహించారు. అనంతరం భగవద్గీతలోని 18 అధ్యాయాలను భక్తులు భక్తి భావంతో ఆలపించారు. విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు అరవ రమణయ్య, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లివెంకటరమణలు భగవద్గీత ప్రాధాన్యాన్ని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గీతా సేవా సత్సంగం అధ్యక్షులు బొమ్మవరం మునీశ్వర్ రెడ్డి, కార్యాధ్యక్షులు తుంగా వెంకటరమణారెడ్డి, కార్యదర్శి బొట్టా రామచంద్రయ్య నాయుడు, కోశాధికారి నాగా వేణుగోపాల్ రెడ్డి, బద్వేలు సుబ్బరాయుడు, పూల సుబ్బయ్య, బొమ్మా రామ సుబ్బమ్మ, నాగా సుభాషిణి, ఆకేపాటి మహేశ్వరమ్మ, అరవ రమణయ్య, చీనేపల్లి చంగయ్య, పలుకూరి వెంకటరమణ, దగ్గుబాటి శ్రీహరి నాయుడు, పోతుగుంట నాగేశ్వరరావు, ఆంజనేయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

– ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి హర్షం – 14వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని మదనపల్లి ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) హర్షం వ్యక్తం చేశారు. సోమవారం 14వ వార్డు పరిధిలో గల లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను తూ.చ.తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు .ప్రజా రాజధాని అమరావతి,ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ఐటీ రంగం కొత్తపుంతలు తొక్కుతోందన్నారు. పరిశ్రమలు,పెట్టుబడులు పెద్దఎత్తున తరలివస్తున్నాయని కొనియాడారు. ఇక మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారని,ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన జిల్లాను సాకారం చేసి సరికొత్త చరిత్ర సృష్టించారని ప్రశంసించారు. ఆయన సారధ్యంలో మదనపల్లె జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామన్నారు.

# తప్పుడు పత్రాలతో మా భూమిని కాజేయాలని చూస్తున్నారు

– వారి నుండి మాకు ప్రాణహాని ఉంది – న్యాయం చేయాలణి సబ్ కలెక్టరుకి పత్రి హరి వినతి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తప్పుడు పత్రాలతో మా భూమిని కాజేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని,వారి నుండి భూమిని కాపాడాలని తంబళ్లపల్లి నియో జకవర్గం, ఎద్దుల వారిపల్లి పంచాయతీ,దండువారిపల్లికి చెందిన పత్రి హరి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి వారసత్వంగా సంక్రమించిన ఆస్తి సర్వే నెం.500/1లో 1-29 ఎకరా భూమి కలదన్నారు. ఈ భూమిలో తాము గత 40 సంవత్సరాల నుండి రెండు బోర్లు వేసుకుని,రెండు విద్యుత్ సర్వీసులు నా పేరట మా అన్న పత్రి నారాయణ పేరిట ఉన్నాయన్నారు. మేము ఈ భూములు 40 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటూ మా కుటుంబాలు పోషించుకుం టున్నామని, అయితే గత కొన్ని రోజులుగా మా భూమిని కబ్జా చేయాలని దురుద్దేశ్యంతో దండువారి పల్లికి చెందిన గంట్ల విశ్వనాథ్,గంట్ల సుధాకర్ అనే వ్యక్తులు రికార్డులు లేకున్నా ఆటో మ్యూటేషన్ అని తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకొని మాకు అనేక ఇబ్బందులు పెడుతున్నారు. మారణాయుధాలతో మమ్మల్ని చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. పైతెలిపినభూమినిదున్నుటకు వెళ్తే మహిళలు వచ్చి భూమి సాగు చేయకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ 25వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో మా ఊరికి చెందిన గంట్ల సురేంద్ర,గంట్ల విశ్వనాథ్, గంట్ల సుధాకర్ అనే వ్యక్తులు ముగ్గురు నాపై పాత కక్ష మనసులో పెట్టుకొని రాత్రి సమయంలో గంట్ల సురేంద్ర కత్తి తీసుకుని నా ఇంటి ముందర కొచ్చి అనేక సార్లు గొడవలు చేశాడన్నారు. మా ఇంటిపైకి రాళ్లు విసురుతూ దుర్భాషలాడుతూ భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. ప్రాణభయంతో డయల్ 100కి ఫోన్ చేసి చెప్పామని,పోలీసులు వచ్చి మా ఊర్లో విచారించగా గొడవకు సంబం




ధించిన వీడియోను వారికి సమర్పించి ఫిర్యాదు చేస్తామన్నారు. నేను రాత్రి సమయంలో పోలీస్ స్టేషనుకు పోలేక నేను పీజీఆర్ఎస్ ఏఎన్ఎంపై 202511252180 ఫిర్యాదు చేశామన్నారు. వారు,వారి అనుచరులు కొంతమందితో నాకు,నా కుటుంబానికి ప్రాణహానిఉందని,వారి నుండి నాకు నా కుటుంబానికి రక్షణ కల్పించి,పై తెలిపిన వారు, వారిఅనుచరులుపైనచట్టపరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

# గ్రూపు సభ్యుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సంఘమిత్ర



– రుణాలు ఇప్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం – చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టరుకి వినతి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నిమ్మనపల్లి మండలం,ముష్టూరు గ్రామం,చల్లావారిపల్లి భరత్ ఎస్. హెచ్.జి గ్రూప్,గురుపౌర్ణమి ఎస్. హెచ్.జి మరియు ఇతర గ్రూపు సభ్యులు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల ఫిర్యాదు వేదికలో సబ్ కలెక్టరు చల్లా కళ్యాణికి వినతిపత్రం అంద జేశారు.సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలువురు గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ముష్టూరు గ్రామం చల్లావారిపల్లికి చెందిన ముష్టూరు గ్రామసమాఖ్య 3లో సంఘమిత్రగా పనిచేస్తున్న జి.సుధాకర్ భార్య జి.సరిత సంఘ సభ్యులను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని పిర్యాదు చేశారు. సభ్యులకు బ్యాంకు లింకేజీ,స్త్రీనిధి,సిఐఎఫ్,ఉన్నతి వంటి ఏ లోనూ ఇచ్చిన పర్సెంటేజీ ప్రాకారం డబ్బులు ఇస్తేనే లోన్లు ఇప్పిస్తుందని ఆరోపిం చారు.భారత్ స్వయం సహాయక సంఘంలో ఎస్.నమీరా బేగం అనే నిరుపేద సభ్యురాలికి,ఆమె కుమార్తెకు అనారోగ్య కారణంగా ఆపరేషన్ కొరకు రుణం కావాలని సంఘమిత్ర ను ప్రాధేయపడిన సహాయం చేయకుండా దుర్భాషలాడిందని ఆరోపించారు. అనంతరం సిసికి విన్నవించుకొని ఆమె నుండి చెప్పించిన కూడా ఆమె మాట కూడా వినకుండా, తనకు ఇవ్వవలసిన పర్సెంటేజీని తన ఖాతాకు జయ చేయుంచుకొన్నదన్నారు.తాము లోన్ తీసుకుని సకాలంలో సక్రమంగా చెల్లించినా కూడ గ్రూపు సభ్యులను చాలా ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై పలుమార్లు ఏపీఎంకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఎటువంటిచర్యలుతీసుకోలేదన్నారు. కావున సంఘ మిత్ర స్థానంలో కొత్తవారిని నియమిం చాలని కోరారు.అంతేకాకుండా సభ్యులు కట్టిన బ్యాంకు లోన్లు సిఐఎప్ లోన్లు,స్త్రీనిధిలోను సక్రమంగా చెల్లిస్తున్న వారి లోన్ ఖాతాకి జయచేయకుండా వాడుకొంటూ అప్పు పేరుతో అధికంగా వసూలు చేస్తుందన్నారు.కావున ఆమెపై సంబంధిత అధికారులతో విచారణ చేపట్టి చర్యలు తీసుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమీరా బేగం,రత్నమ్మ, సులేమా,రజియాబి.సుల్తానా,షబీనా, బాను, గోవిందమ్మ,రేష్మ,రాణితోపాటు పలువురు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి కూటమికే సాధ్యం

సింగల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కె సాధ్యపడుతుందని సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు తెలిపారు మండలంలోని జంగాలపల్లి గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాహంగా అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల చేత అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప నిర్ణయం తీసుకున్నాడని గత వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల చేత పెన్షన్ పంపిణీ చేసి ప్రభుత్వ ఉద్యోగులను కించపరిచే విధంగా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే చెల్లుబాటు అవుతుందని ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బాధ్యతగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టిందని దళారీ వ్యవస్థ చెల్లుబాటు అయిందని తెలిపారు రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి మన ఏపీకి ఎన్నో కంపెనీలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఆయన కృషి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 96 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



**గాలివీడు,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఈరోజు ఒకటో తేదీన 96 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మొత్తం ఎంపీడీవో సిబ్బంది సచివాలయ సిబ్బంది తోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీవో పూలు కుంట పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వివిధ రకాల 7000 పింఛన్లు కలవని సోమవారం ఒక్కరోజులోనే 6,700 పింఛన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 96 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని 10 గంటలకు 80 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని మిగతాది సాయంత్రం నాలుగు గంటలకు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.మండలంలోనిఅన్ని గ్రామ పంచాయతీలలోపింఛన్లపంపిణీకార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ రెడ్డి, ప్రియ , టిడిపి నాయకుడు భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రికి మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో మరియు ప్రభుత్వ జూనియర్ కళశాలతో మమేకమై ప్రిన్సిపాల్ చొరవతో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ప్రభుత్వం ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రికి సిబ్బంది,బోధనేతరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అరిఫుల్లా,హసీనా పాల్గొన్నారు.డాక్టర్ అరిఫుల్ల ఎయిడ్స్ గురించి అవగాహన కల్పిస్తూ ఆసుపత్రికిలో అందిస్తున్న సేవలు గురించి తెలియ జేశారు.ఐసీటీసీ కేంద్రంలో అందించే సేవలు గురించి ఐసీటీసీ కౌన్సెలర్ ఆనంద్ ఎయిడ్స్ గురించి ఎవరూ ఆధైర్య పడవొద్దని హెచ్.ఐ.వికి ముందులు ఉన్నాయి.జీవిత కాలం ఆరోగ్యంగా వుండవొచ్చు,హెచ్.ఐ.వి బాధితులకు అండగా 2017 యాక్ట్ కూడా వుందన్నారు.అవగాహన కల్పించారు.అలాగె ఎల్.టి లక్ష్మీకాంత్ సైతం హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగానే చేస్తాము.పరీక్షలు చేసుకోవడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.అలాగే జూనియర్ కళశాల ఎన్.ఎస్.ఎస్ మరియు రెడ్ రిబ్బన్,ఉపాద్యాయులు కూడా విద్యార్థులు ఈ దశలో ఎయిడ్స్ గురుంచి తెలుసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు కృషి మరియు ఎల్.డబ్ల్యూ.ఎస్ కూడా పాల్గొన్నారు.

# మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణదేవరాయలు జిల్లాగా నామకరణం చేయాలి

– రాయల్ యూత్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ – ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో సబ్ కలెక్టరుకి వినతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నూతనంగా ఏర్పాటు చేసిన మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణదేవరాయులు మదనపల్లి జిల్లాగా అధికారికంగా నామకరణం చేయాలని రాయల్ యూత్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్,బలిజ సామజిక వర్గం నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా స్థానిక మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో బలిజ నాయకులు ముని గోపాల కృష్ణ,రాయల్ గణి,జయరాం, వేణన్న, కొండయ్య, పసుపులేటి వరప్రసాద్, చంద్రశేఖర్, వెంకటేశ్, రామచంద్ర,చక్రి కలిసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా రేగడి ప్రసాద్ కుమార్ రాయల్ మాట్లాడుతూ తెలుగు జాతికి శాశ్వత కీర్తి తీసుకు వచ్చిన అఖండ భారతదేశ చక్రవర్తి,సాహిత్య సంస్కృతి సంపదను ప్రపంచానికి పరిచయం చేసిన మహామహుడు శ్రీ శ్రీకృష్ణ దేవరాయులు అన్నారు. కావున మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణదేవరాయలు మదనపల్లె జిల్లాగా అధికారికంగా నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అయితే తాము కృష్ణదేవరాయలు మదనపల్లి జిల్లాగా నామకరణం చేయాలని కోరితే దాన్ని కొందరు వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు.అనంతరం రాయల్ గణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 28 శాతం జనాభా కలిగిన బలిజల న్యాయమైన డిమాండును ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో ఏ జిల్లాకు శ్రీ కృష్ణ దేవరాయలు పేరును ఎక్కడ పెట్టలేదని గుర్తు చేశారు.రాయలసీమలో శ్రీ కృష్ణ దేవరాయలు పేరు,కొత్తగా ఏర్పడిన మదనపల్లె జిల్లాకు పెట్టడం సమంజసమన్నారు. తెలుగు ప్రజలు, రాయలసీమ వాసులు,బలిజ సామాజికవర్గండిమాండును ప్రభుత్వం, పాలకులు పరిగణలోకి తీసుకొని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎన్.మునిగోపాల కృష్ణమాట్లాడుతూ మదనపల్లె ప్రాంత అభివృద్ధి, చరిత్ర,సంస్కృతికి గౌరవం దక్కేలా శ్రీకృష్ణదేవ రాయుల జిల్లా పేరును ప్రభుత్వం ప్రకటించాలన్నారు.రాయలసీమలోతొమ్మిదవ జిల్లా మదనపల్లికు మదనపల్లి జిల్లా పేరుకు అదనంగా కృష్ణ దేవరాయల పేరు చేర్చి కృష్ణదేవరాయ మదనపల్లి జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.




# కొటాలలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కొటాల సచివాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ త్యాగరాజు, ఏపీఓ అంజనప్ప ,డిఆర్పి రాజునాయక్, విఎస్ఏ నంద కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉపాధి హామీలో జరిగిన 34 కరువుపనుల పైవిచారణనిర్వహించారు.గ్రామంలోకూలీలకుకల్పించిన పనుల పై రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కూలీలు ఉపాధి హామీ కరువు పనులు పెంచాలనిఅధికారులను కోరారు. ఈ గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, టిడిపినాయకులుసుధాకర్,అల్లాబక్షు,మల్లికార్జున,ఉపాధికూలీలు పాల్గొన్నారు.



# రేణుమాకులపల్లి టిడిపి గ్రామకమిటీ ఎన్నిక ఏకగ్రీవం

– హాజరైన మండల ఎన్నికల పరిశీలకులు ఆర్.జె.వెంకటేష్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలం,రేణుమాకులపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సమావేశం సోమవారం తంబళ్లపల్లి మండల ఎన్నికల పరిశీలకులు ఆర్.జె. వెంకటేష్ అధ్యక్షతన జరిగినది.ఇందులో భాగంగా టిడిపి నూతన గ్రామ కమిటీని పార్టీ నాయకులు,కార్యకర్తలు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.షామీర్ బాషాను తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడిగా,టి.మధుసూదన్ రెడ్డిని గ్రామ తెలుగు యువత అధ్యక్షుడిగా,మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఫక్రుల్లా,బీసీ సెల్ అధ్యక్షుడిగా సోమశేఖర్,ఐ టీడీపీ అధ్యక్షుడిగా సోమశేఖర్,ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఆవుల భాస్కర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. రేణుమాకుల పల్లెలో పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికి గ్రామ కమిటీలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఎటువంటి సిఫారసు లకు తావు లేకుండా,అందరి ఆమోదంతోనే గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.క్రమశిక్షణకు తెలుగుదేశం పార్టీ మారుపేరని,పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి అధిష్ఠానం సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు.త్వరలో జరగబోవుస్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు మరియు పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతనకమిటీలుపనిచేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలుతెలియజేశారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకటో తేది పెన్షన్ల పంపిణీ తెదేపా కె సాధ్యం : తెదేపా మండల అధ్యక్షుడు చప్పిడి



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** ప్రతి నెలా ఒకటో తేది పెన్షన్ల పంపిణి ఒక్క తెలుగుదేశం పార్టీ కె సాధ్యమని తెదేపా సుండుపల్లె మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షులుగామొదటినెల సోమవారం మండలం లోని వివిధ గ్రామాలలో అట్టహాసంగా పెన్షన్లను కూటమి పార్టీల నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అధికారులతో కలిసి పంపిణి చేశారు. మండలంలో ని చెన్నం శెట్టి పల్లె, తిమ్మసముద్రం, భాగం పల్లె, కుంటల ముందర, టెక్కం హరిజన వాడ, గుండ్లపల్లె లలో పెన్షన్ల పంపిణి లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా రమేష్ నాయుడు నాయకులతో కలిసి మాట్లాడుతూ ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధిదారులకు ఆసరాగా నిలు స్తున్నా యన్నారు. తెల తెల వారు తుండగానే ప్రతి నెలా పెన్షన్లు పంపిణి చేయుటకు కూటమి ప్రభు త్వం ప్రత్యేక కృషి చేస్తోంద న్నారు.నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పథకం పేద ప్రజలందరికీ ఒక సంజీవిని లాంటిది ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని కోరారు. ఈ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీకార్యక్రమం నాయకులందరి సహకారంతో పంపిణీ చేపట్టడం శుభ పరిణామమన్నారు. వచ్చే ఎన్నికలలోనూ సైకిల్ గుర్తుకు ఓట్లు ఓయాల్సిన అవసరం ఉందని అధ్యక్షులు రమేష్ నాయుడు, తెదేపా రైల్వే కోడూరు అబ్జర్వర్ శివప్రసాద్ నాయుడులు పెన్షన్ లబ్దిదారులకు సూచించారు. మండలంలో ఉన్న పలు గ్రామాల్లో ఉదయం 6 గంటలకేపింఛన్‌పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ కార్య క్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు,మండల ప్రధాన కార్య దర్శియూసుబ్‌సలాం, కొక్లస్టర్ మహేష్ వర్మ,గ్రామ కమిటీల అధ్యక్షులు సుబ్బరామయ్య,షేక్ ఫయాజ్, యం. రెడ్డెయ్య నాయుడు,యం. శేఖర్ నాయుడు,బుక్కే రెడ్డి నాయక్ టీడీపీ సీనియర్ నాయకులు శివ కుమార్‌నాయుడు,షంషల్లాఖాన్ వెంకటేష్ నాయు డు నాగ సుబ్బయ్య యర్రంరెడ్డి రాజా నాయుడు రెడ్డిశేఖర్ రాజు,మంత్రి శివారెడ్డి, పొలిమేరపల్లె శ్రీనివాసులు రెడ్డి,వెంకట్రామరాజు అమరనాథరెడ్డి పాపరాజు రామచంద్ర షేక్ ఫాతిమాప్రతాప్‌రెడ్డినీటిసంఘం అధ్యక్షులు లగిశెట్టి రామాం జులు, ఆనంద్ రెడ్డి,యం. వెంకట్ర మన, బీజేపీనాయ కులు జగదీష్ స్వామి, రాచ రాయుడు జీవీ సత్య నారాయణ నాయుడు, జనసేననాయ కులురెడ్డి రాణి,రామా శ్రీనివాసులు, ఓబులేసు, రాజగోపాల్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంక్షేమం

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి
- లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంక్షేమం వెల్లివిరుస్తోందని మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని 9వ వార్డు పరిధిలో సుభాష్ రోడ్డులో మాజీ కౌన్సిలర్,వార్డు ఇంచార్జ్ బాబు నాయుడుతో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమి స్తున్నారని కొని యాడారు.కూటమి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోం దన్నారు.ప్రతి నెల ఒకటో తారీకు వృద్ధులు, దివ్యాం గులు, వితంతువులకు పండుగ రోజు లాంటిదన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.అనంతరం స్థానికంగా ఉన్న రేషన్ దుకాణాన్ని సందర్శించి బియ్యం నాణ్యతను పరిశీలిం చారు. కార్డుదారులకు నిరంతరం అందుబాటులో ఉండి రేషన్ సరుకులను సకాలంలో అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి,గట్టు చంద్రశేఖర్ నాయుడు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవ్వ తాతల పెద్దకొడుకు చంద్రన్న

■ దళారీ వ్యవస్థకు చెల్లుబాటు ■ సంక్షేమం అభివృద్ధి, కూటమికే సాధ్యం ■ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి సంక్షే మం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు తెలిపారు సిద్ధవటం మండలంలోని మిట్టపల్లి బెటాలియన్ సమీపాన సోమవారం రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అవ్వ తాతలకు ప్రతి నెలపంపిణీ చేస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు జగన్ మోహన్ రాజు ఆదేశాలతో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నాడు ఈ సందర్భంగా నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ తీసుకుని వచ్చి ప్రభుత్వ అధికారులను పక్కనపెట్టి దళారీ వ్యవస్థగా అవ్వ తాతలకు పింఛను పంపిణీ చేశారని మా ప్రభుత్వంలో అధికారులచే ఒక బాధ్యతగా ప్రతినెల 1వ తేదీన పంపిణీ కార్యక్రమం చేపడు తున్నామని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎంపవన్‌కళ్యాణ్‌కి సాధ్యమని తెలిపారు మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ అవ్వ తాతలకు పెద్ద కొడుకులా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన వాగ్దానం ప్రకారం పెన్షన్ రెట్టింపు చేసి మాట నిలబెట్టుకు న్నాడని గత పాలనలో అవ్వ తాతలకు చేసింది ఏమీ లేదని మా ప్రభుత్వం వచ్చాక వారికి పెన్షన్ రెట్టింపు చేసి ఒక భరోసా కల్పించామన్నారు జిల్లా యాదవ సంఘం సెక్రటరీ కృష్ణ మాట్లాడుతూ పేద బలహీన వర్గాల సామాజిక వర్గాల కుటుంబాలకు టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులలో ఎక్కువ శాతం బీసీలకే కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని గత ప్రభుత్వంలో ఒకే సామాజిక వర్గానికి పదవులు కట్టబెట్టి, బీసీలకు ద్రోహం చేశారని సామాజిక న్యాయం టిడిపి పార్టీతో సాధ్యమన్నారు ఈకార్యక్రమంలోటిడిపిమండలఅధ్యక్షులు రాజ శేఖర్,నియోజకవర్గబీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, యాదవ సంఘం సెక్రటరీ కృష్ణయ్య, పార్లశ్రీనివాసులుసచివాలయసిబ్బంది పాల్గొన్నారు

## తంబళ్లపల్లె డిప్యూటీ ఎంపీడీవోగా మారుతీ కుమార్ బాధ్యతలు



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లె మండల డిప్యూటీ ఎంపీడీవోగా మారుతి కుమార్ సోమ వారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన చిత్తూరు జిల్లా పరిషత్ సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తూ పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా ఇక్కడికి వచ్చారు. ఆయనకు ఎంపీడీవో పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, ఏవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగ రాజు,సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, కార్యదర్శులు ఘనంగా స్వాగతించారు.

## ఎయిడ్స్ నివారణ పై విద్యార్థుల ర్యాలీ




**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులు కాలేజీ అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు.ఎయిడ్స్ పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రభాకర్ తెలిపారు. జూనియర్ కాలేజీ నుండి మూడు రోడ్ల కోడలి వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అల్తాఫ్ భాను, అధ్యాపకులు కృష్ణప్ప, రాజ వర్ధన్ రెడ్డి, నోములమ్మ, అమరావతి, కళావతి,జయ చంద్ర రెడ్డి, లక్ష్మీనారాయణ, శివ శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.తంబళ్లపల్లె మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐసిటిసి, కృషి సంస్థ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ తేజస్వి మాట్లాడుతూ ఎయిడ్స్ పై అవగాహన పెంచుకొని బాధితులకు తోడుగా నిలిచి మనోధైర్యం నింపుతూ ముందస్తు జాగ్రత్త ముఖ్యమన్నారు. అనంతరం విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పై అప్రమత్తంగా ఉండాలని నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీ చేసి క్రాస్ రోడ్ లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ గౌడ్, సుమలత, ఐ సి టి సి కౌన్సిలర్ చంద్రమోహన్, ఓ ఆర్ డబ్ల్యు సావిత్రి, పల్లవి, ప్యారి, వసంత, నాగరాణి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలు దేశంలోనే ఏపీ ఫస్ట్

**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని పెన్షన్ పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రోళ్ల రెడ్డయ్య మరియు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి రాంప్రసాదరెడ్డి, ఆదేశాలతో ఎన్టీఆర్ సామజిక పెన్షల్ల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అటవీశాఖ కోర్పరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్ మాజీ డిసిసిబిడైరెక్టర్ పోల్ సుబ్బారెడ్డి కార్యక్ర మంలోభాగంగాలసి పెన్షల్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈసందర్భముగా వారు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం సామజిక పెన్షన్లు,వృద్ధాప్య అంగవైకల్య, డయాలసెస్, రోగులకు అందిస్తున్న డబ్బులు దేశంలోనే మన కూటమి ప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉందని అన్నారు ఇంత పెన్షన్ ఇచ్చే రాష్ట్రం ఏదిలేదన్నారు వయో వృద్దులు అంగ వైకల్యం కలవారు వికలాంగులు, డయాలసెస్ రోగులు ఏటువంటి, ఇబ్బం దులుపడకుండాఉండాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభత్వం ఈమంచి నిర్ణయం తీసులోన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలోలక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మండల అధ్యక్షులు ఉమాపతి రెడ్డి అన్నమయ్య జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు భాస్కర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలం మైనార్టీ నాయకులు ఆరిపుల్లా , తెలుగుదేశం పార్టీ నాయకులు సాదుల్ల ,గంగాధర్ , ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో సోమవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలగిరి సిద్ధప్ప ఆధ్వర్యంలో తంబళ్లపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకుడు గుల్లోళ్ల శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్ యాదవ్ వర్గీయులు ఘనంగా నిర్వహించారు. బాణాసంచా పేల్చి భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ సిద్ధప్ప మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా పనిచేసిన శంకర్ యాదవ్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు న్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగు దేశం పార్టీ నాయకులు శంకర్ యాదవ్ అభిమా నులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, శంకర్ యాదవ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటం ముందు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సీఎం చంద్రబాబు, లోకేష్,జి శంకర్‌యాదవ్‌నాయకత్వాలువర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, వెంకట్ రెడ్డి, పురుషోత్తం, వీరాంజ నేయులు, తెలుగు యువత నరసింహులు, రాజు, రామచంద్ర, కాల నారాయణ,దండువారిపల్లె రమణ, నరసింహులు, కోటకొండ రాజేష్, చిన్న రెడ్డప్ప, సురేంద్ర, రాధా శెట్టి, నిజాముద్దీన్, రామ చంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్వారీ టిప్పర్లు,లారీల రాకపోకలతో దెబ్బతిన్న రోడ్డు

– ద్విచక్ర వాహనాలు,ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది – సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి సత్య,నారాయణస్వామి వినతి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : కోటవారిపల్లి పంచాయతీలో ఉన్నటువంటి క్వారీలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సత్య, నారాయణస్వామిలు సోమవారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం క్వారీ పనుల నిమిత్తం లారీలు,టిప్పర్లు రాకపోకలతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైందన్నారు.దీంతో ద్విచక్ర వాహనాలు,ప్రజలు భయం గుప్పెట్లో పెట్టుకుని రోడ్డు గుండా ప్రయాణిస్తున్నారన్నారు.క్వారీ పనులు చేసే నిమిత్తం పెద్దపెద్ద రాళ్లు పొలాల్లోకి వచ్చి



పడుతున్నాయని,అదేవిధంగా గొర్రెలు,పశువులపై ఈ రాళ్లు పడడం ద్వారా గాయాల పాలవుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పేలుళ్లు జరిగే సమయంలో పెద్దఎత్తున శబ్దాలు వచ్చి ఇళ్లల్లో ఉండే పరిస్థితి లేకుండా పోతుందన్నారు.మరి ముఖ్యంగా వర్షాకాలం వస్తే ఈ రోడ్డు కూడా వెళ్లాలంటే నరకంచూడాల్సివస్తోందన్నారు.దీనిపైన పలుమార్లు అధికారులకు అర్జీలు సమర్పించిన ప్రయోజనం లేకుండాపోయిం దన్నారు.ఈ సమస్యపై స్పందించి క్వారీలనుండిప్రజలకుఇబ్బందులులేకుండా చూడాలని,రోడ్డుకుమరమ్మతులుచేయాలనివిజ్ఞప్తి చేశారు.

# సిద్దవటం తహసీల్దారుకు వినతిపత్రం అందచేసిన జేఏసీ నాయకులు

**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండలాన్ని రాయచోటిలో కలపడం పట్ల సిద్దవటం జె.ఏ.సి సభ్యులుసోమవారం మండల వ్యాప్తంగా వందలాది మంది ప్రజల సంతాకాలు సేకరించి సిద్దవటం తహసీల్దారు ఆకుల తిరుమల బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ సిద్దవటం మండలాన్ని యధావిధిగా కడపలోకే వుంచాలని లేదా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించి సిద్దవటం మండలాన్ని రాజంపేటలోకి కలపాలని తహసీల్దారు కు వినతిపత్రం అందచేశామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్నవిభజన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట రాయచోటి వద్దు కడప ముద్దు– రాయచోటి వద్దు రాజంపేట ముద్దు అనే నినాధాలతో హోరెత్తిం చారు. మండలంలోని అన్ని పార్టీల నాయకులు ఉద్యమించాలని చాలా మంది నోరు విప్పి ముందుకు రావడం లేదని ఇలాగైతే వచ్చే స్దానిక ఎలక్షన్లలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఇప్పటికైనా నాయకులు ఉద్యమాన్ని ముందుండి నడిపించి పై స్దాయి నాయకులకు ప్రభుత్వ పెద్దలకు విన్నవించి సామాన్య ప్రజల పక్షాన నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న రైతులు, చేనేత కార్మికులు, విద్యావంతులు, మేధావులు, వ్యాపార వేత్తలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. జేఏసీ కార్యాచరణలో భాగంగా తదుపరి కడప జిల్లా కలెక్టరు కలసి వినతిపత్రం అందించ నున్నట్లు సభ్యులు తెలిపారు.

# దళిత, గిరిజనులు నిరంతరం ఎదుర్కొంటున్న గ్రామ సమస్యలపై ఎంఆర్ఓ అమర్నాథ్‌తో చర్చలు

కామ్రేడ్ పండు గోల మణి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో దళితులు, గిరిజనులు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం రెవెన్యూ తహసిల్దార్ అమర్నాథ్ తో స్పందన కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండుగోలమణి చర్చించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పండు గోల మణి మాట్లాడుతూ కోడూరు మండలంలో శెట్టిగుంట, మాధవరం పోడు, చియ్య వరం, ఓబనపల్లె, అనంతరాజుపేట, సురపరాజు పల్లి, బుడుగంటపల్లి, రెడ్డివారిపల్లె తదితర గ్రామపంచాయతీలలో దళిత, గిరిజనులకు స్మశానం వాటిక లేక, గ్రామీణ ప్రాంతాలలో సరైన రోడ్లు , విద్యుత్ తో పాటు త్రాగునీటి సమస్య తో సతమతమవు తున్నారని తక్షణమే ఈ గ్రామపంచాయతీలలో నిరుపేద దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని, అంతేకాకుండా స్మశానవాటికలకు రోడ్లు వేసి స్మశానాన్నికి కాంపౌండ్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గిరిజనులకు సంబంధించిన స్మశాన వాటికలు ఎక్కడ ఏర్పాటు చేయలేదని దళితులకు ఉన్న స్మశానాలు అగ్రకులస్తులు ఆక్రమించి అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆక్రమణకు గురి అయిన స్మశాన వాటిక లను



రీసర్వేచేసి స్మశాన వాటికలకు ముళ్లకంచ ఏర్పాటు చేయాలన్నారు. కోడూరు మండలంలో ఉన్న క్రైస్తవులకుస్మశానవాటికలులేక ఇబ్బంది పడుతున్నారనితక్షణమే క్రైస్తవులకు స్మశానవాటు కులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పండుగోల మణి తో పాటుకార్మికసంఘం సభ్యులు, అధికారులు గిరిజన నాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలి

పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో దిత్వా తుపాను ప్రభావం నేపథ్యంలో లోటట్టు ప్రాంత ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ సూచించారు. తుఫాను కొనసాగుతున్న రోజుల్లో ప్రమాదకర ప్రాంతాలుఉధృతంగాప్రవహించే నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకూడదని వాటి దగ్గర జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. పిల్లలు, వృద్ధులను బయటకు అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుఫాను ఉధృతి తగ్గేంతవరకు అవసరం తప్ప ఇంటి బయటకు రాకపోవడం మంచిదని ఆయన తెలిపారు. తుపాను నేపథ్యంలో సోమవారం విద్యార్థులకు సెలవులు ప్రకటి ంచినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలను వర్షంలో తిరగనీయకుండా ప్రత్యేకంగా జాగ్రత్తలు అవసరమన్నారు. ఈ దిత్వా తుఫాను ప్రభావం వల్ల నియోజకవర్గ ప్రతి ఒక గ్రామంలోను ఎటువంటి సమస్యలు తలెత్తే కుండా సంబంధిత అధికారులు చొరవచూపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ



కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే రెవెన్యూ, పోలీసు లేదా సంబంధిత ప్రభుత్వ అధికారులకు తెలియజేయాలని పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు.

# గుంతల రోడ్డుకు మరమ్మత్తులు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర వర్షానికి రాయచోటి సుండుపల్లి రోడ్డు వర్షానికి గుంతల ఏర్పడడంతో సుండుపల్లి మండల టిడిపి అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు చొరవ చూపి సొంత నిధులతో మరమ్మతులు చేయించాడు. రోడ్డులో ఉండే గుంతలను పూడ్చి వేయడంతో వాహనదారులు,పాదరక్షదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బెల్ట్ షాపుపై దాడులు ఒకరు అరెస్ట్

**గుర్రం కొండ,మేజర్ న్యూస్** : గుర్రంకొండ మండలం గొల్లపల్లి క్రాస్ వద్ద అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై ఎస్ఐ బాలకృష్ణ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం అకస్మిక దాడులు నిర్వహించారు. దాడిలో 32 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని, మద్యం విక్రేతను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. మండల పరిధిలో అక్రమ బెల్ట్ షాపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని ఎస్ఐ హెచ్చరించారు. ఇలాంటి అక్రమకార్యకలాపాల్లోతరచూప్రమేయం ఉన్న వ్యక్తులపై గ్రామ బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.